శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

కళాశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థుల సహకారం మరువలేనిది

నెల్లూరు,జూన్10 ప్రభాతవార్తన–విద్య డికే జూనియర్ కళాశాల హాస్టల్ భవనాన్ని పూర్వవిద్యార్థుల సహకారంతో ఆదునీకరించి నేడు ప్రారంభించుకోవటం మిక్కిలి సంతోషంగా ఉందని, కళాశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు అందించిన సహకారం మరువలేనిదని కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కళాశాలలో హాస్టల్ భవన పునఃనిర్మాణానంతరం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కళాశాల పూర్వవిద్యార్థులు నెల రోజుల కాలంలో సుమారు 7 లక్షల రూపాలు పునఃనిర్మానానికి అందించటం జరిగిందన్నారు. అదనంగా మరో 1.5లక్షలు ఖర్చుచేశామన్నాని తెలిపారు. జిల్లాలో ప్రైవేట్, కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా తమ ప్రభుత్వ కళాశాల ఉత్తమ ర్యాంకులు సాధించటం జరుగుతుందన్నారు. జిల్లాలోని విద్యార్థుల తల్లిదండ్రులు వారి వారి పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలని కోరారు. పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ సహకారంతో అందరూ విద్యార్థులు ఏకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అలాగే భవిష్యత్‌లోకూడా కళాశాల అభివృద్ధికి తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కొండయ్య, హాస్టల్ కమిటి సభ్యులు శ్రీదేవి,రమాదేవి, రేవతి, పూర్వ విద్యార్థులు కుసుమ కుమారి, శేషమ్మ, జయలక్ష్మీ, ఇందూరు సుజాత, సుజాత,ప్రసన్న, ప్రమీల, పూర్ణచంద్రకుమారి, విజయలక్ష్మీ, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరిని కలిసిన కాకర్ల

విజమూరు,జూన్10,ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు సోమవారం ఉండవల్లిలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా భువనేశ్వరి తొలిసారిగా ఎన్నికల బరిలో నిలిచి అఖండ విజయం సాధించిన కాకర్ల సురేష్‌ను అభినందించారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తూ ఆ ప్రాంత ప్రజాభిమానాన్ని పొందుతూ పార్టీ అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను కొనియాడారు. భవిష్యత్తులో అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధికి దోహదపడాలన్నారు. ఈకార్యక్రమంలో కాకర్ల సురేష్ సతీమణి లక్ష్మీప్రవీణ, కుమార్తె ధాత్రి, తమ్ముడు కాకర్ల సునీల్ , సునీల్ సతీమణి సురేఖలు పాల్గొన్నారు.

అక్రమ తెల్లరాయి తరలిస్తున్న వాహనాలు సీజ్



సైదాపురం, జూన్ 10, ప్రభాతవార్త సైదాపురం మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తెల్లరాయి తరలిస్తున్న వాహనాలపై జిల్లా మైనింగ్ విజిలెన్స్ ఏడీ బాలాజీనాయక్, ఆయన బృందం సోమవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని లింగసముద్రం గ్రామంలో ఉన్న ఓ యార్డు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా తెల్లరాయి తరలిస్తున్న రెండు లారీలను సైదాపురంలోని పెట్రోల్ బంకు సమీపంలో పట్టుకుని సీజ్ చేశారు. సీజ్ చేసిన వాహనాలను స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించడం జరిగిందని విజిలెన్స్ ఏడీ బాలాజీనాయక్ తెలిపారు.

బాణాసంచా గూడెంలో అగ్నిప్రమాదం

బిట్రగుంట, జూన్ 10, ప్రభాతవార్త బోగోలు మండలం కప్పరాలు తిప్ప వద్ద గల బాణాసంచా గూడెంలో సోమవారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు తెలిసింది. బాణాసంచా గూడెంలో ప్రమాదం జరిగే సమయంలో యజమానితో పాటు యజమాని కుమారుడు, పనిచేసే వ్యక్తి ఒకరు ఉన్నారు. ప్రమాదంలో మంటల్లో యజమాని, యజమాని కుమారులకు స్వల్ప గాయాలు కాగా పనిచేసే వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. తీవ్ర గాయాలైన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే బిట్రగుంట పోలీసులు తీవ్రంగా గాయపడిన వారిని వైద్య చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

తెలుగుదేశం గెలుపుతో సోమిరెడ్డికి మద్దతుగా రుద్రాభిషేకం

మనుబోలు, జూన్ 10, ప్రభాతవార్త స్థానిక కోదండరామపురం రైల్వే గేటు వద్ద సోమ వారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు విశ్వనాధస్వామి దేవాలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు దండు చంద్రశేఖ ర్‌రెడ్డి దంపతులు ఉభయకర్తలుగా రుద్రాభిషేకం చేశారు. అర్చకులు గందళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక రుద్రాభిషేకం, పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. దం డు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావ డం, సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఎట్టకేలకు విజ యం సాధించడం విశ్వనాధస్వామి దయవల్ల జరిగిందని తెలిపారు. ఇందుకోసం ఈ రుద్రాభి. షేకం స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటున్నామని చెప్పారు. ఈ రుద్రాభి. షేకంలో పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, సానె వెంకటరమణయ్య, రావుల అంకయ్య, శివుడు రాజాగౌడ్, చల్లగిరి ప్రసాద్, దామోదర్‌రెడ్డి, కోసూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వై.సి.పి.కి రాజీనామా చేసిన మేయర్ దంపతులు

-వైసీపీలో చేరి తప్పు చేశాం
మీ బిడ్డలా మా తప్పును మన్నించి హక్కున చేర్చుకోండి

నెల్లూరు కార్పొరేషన్,జూన్ 10,ప్రభాతవార్త: నెల్లూరు నగరమేయర్ పొట్లూరి స్రవంతి,ఆమె భర్త జయవర్ధన్ లు సోమవారం ఉదయం మేయర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వైయస్సార్సీపికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకున్న,కార్పొరేటర్ టికెట్‌ను ఇచ్చి,మా గెలుపుకోసం ఏకగ్రీవం చేసేందుకు రూరల్ శాసన సభ్యులు శ్రీధరన్న,వారి సోదరులు గిరిధర్ రెడ్డిలు కృషి చేశారని తెలి పారు. ఎందరో రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు,రాజకీయ పలుకుబడి కలిగిన పెద్ద నాయకులు డబ్బు సంచులతో తిరిగి మేయర్ అవకాశం మాకు కల్పించాలని శ్రీధరన్న చుట్టూ తిరిగిన సందర్భంలో నేను ప్రత్యేక సాక్షి అని అన్నారు,శ్రీధరన్న మాత్రము మమ్ములను నమ్ముకున్న వారికే మేయర్ పదవి ఇవ్వాలని ఖచ్చితంగా వారికి చెప్పారు.వారు వెనుతిరిగి వెళ్లిపోయారు.15 సంవత్సరాలు ఆయన్నే నమ్ముకుని ఉన్న మాకు మేయర్ అవకాశం కల్పించారు.అలాగే మాలాంటి ఎందరో కార్యకర్తలకు రాజకీయ అవకాశాలు కల్పించారని వివరించారు.రూరల్ ఎమ్మెల్యే శ్రీధరన్న వై.సి.పి.ని వీడినప్పుడు కూడా ఆయన తోనే ఉంటానని స్పష్టం చేశామన్నా రు. కొన్ని ప్రత్యేక పరిస్థితులో అప్పట్లో అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో వై.సీ.పీ లోకి వెళ్ళాల్సి వచ్చిందన్నారు.శ్రీధరన్న పై ఐ ప్యాక్ టీమ్ ఒక స్క్రిప్టి రాసి రోజు మా ఛాంబర్ కు వచ్చి ప్రెస్ మీట్ పెట్టి తిట్టాలని డిమాండ్ తో మాపై ఒత్తిడి తెచ్చినా మేము శ్రీధరన్న పై ఎటువంటి విమర్శలు చేయలేదని చెప్పారు.శ్రీధరన్న తో ఉన్నప్పుడు కౌన్సిల్ హాల్ మేయర్ ను ఇబ్బందులకు గురి చేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే అన్నారు.మేము వైసీపీలో చేరిన నాలుగు రోజులకే అక్కడ పరిస్థితులు అర్థమైపోయాయని ఆదాల ప్రభాకర్ రెడ్డి పెద్ద మనిషికాదని,ఆయన పెద్ద మనిషి ముసుగులో ఉన్న వారన్న విషయాన్ని కూడ తెలుసుకోలేక పోయామని బాధను వ్యక్త పరిచారు.ఆయన కూడా కనీసం నాలుగు రోజులుకూడా మమ్ములను గౌరవించలేదుని చెప్పారు.వైసీపీలో చేరి తప్పు చేశాం మాకు ఉన్నతమైన రాజకీయ భవిష్యత్ ను కల్పించి మేయర్ ని చేసిన శ్రీధరన్నను మేము వదిలి వైసీపీలో చేరి క్షమించలేని తప్పు చేశామన్నారు .మా శక్తికి మించి భరించలేని పరిస్థితులో ను,శ్రీధరన్న ను వదిలిపోవాల్సి వచ్చిందని తెలిపారు.మా పార్టీలోకి రాకపోతే అన్ని విధాలా ఇబ్బందులు పెట్టక తప్పదని,వైసీపీ అనేక చర్యలకు పాల్పడుతుందని,ఈ ప్రభుత్వం గురించి మీకు తెలుసుకదా అని తీవ్రమైన ఛాచ్చరికలతో బెదిరింపులకు దిగారు.మానసిక ఒత్తిడిలో ఉన్నప్పుడు వారు పిలిచినప్పుడు వెళ్లలేదని కౌన్సిల్ మిటింగ్ లో అన్యాయంగా మేయర్ పై రాద్ధాంతం చేసి కేసులు పెట్టేందుకు కూడా వెనుకాడలేదన్నా విషయం అందరికి తెలిసిందేనన్నారు.తప్పని పరిస్థితులలో వైసీపీ లో చేరాల్సి వచ్చిందని వివరించారు. మీ బిడ్డలా మా తప్పును మన్నించి హక్కున చేర్చుకోండిమేము మిమ్ములను వదిలి పైసీపీలో చేరిన తప్పును మన్నించి,క్షమించి మీ బిడ్డలా హక్కున చేర్చుకోవాలని మేయర్ ఛాంభర్‌లో పెట్టిన పాత్రికేయులు సమావేశంలో మేయర్ దంపతులు ఇద్దరూ వేడుకొన్నారు.అలాగే మా ఆరాధ్య నాయకుడైన మీకు మా పరిస్థితులు అన్ని తెలుసు అని బాధను వ్యక్తపరిచారు.మా తప్పులను సరి చేసుకోవడానికి ఒక అవకాశం ఉందని భావిస్తున్నామని తెలియజేశారు.శ్రీధరన్న గాని,వారి కుటుంబ సభ్యులు గాని నేటికి మమ్ములను ఒక్క చిన్న మాట కూడా అనలేదని చెప్పారు.మా తప్పులు అన్ని పెద్ద మనసుతో క్షమించాలని కోరుకున్నారు.

మూడవరోజు వడయతి ఉత్సవాలు

బుచ్చి జూన్ 10 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత వడయతి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. వడయతి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి కి,స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు.సప్తశతి,ఖడ్గమాల పారాయాణాలు నిర్వహించారు.రాత్రికి స్వామి అమ్మవార్ల పల్లకీ సేవకార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులు అమ్మవా రిని,స్వామి వారిని దర్శించుకున్నారు.కార్యక్రమాలను ఆలయ ఇఒ విరుపాయ్యుల గిరికృష్ణ పర్యవేక్షించారు.

ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జిల్లాలో 17ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు

జిల్లా నుండి గన్నవరం
వెళ్లేందుకు 32ఆర్టీసీ బస్సులు
అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ లైటింగ్
జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ వికాస్‌మర్మత్

నెల్లూరు అర్బన్,జూన్10,ప్రభాతవార్త విజయవాడ సమీపంలోని గన్నవరం కేసరపల్లి ఐటీ పార్కు వద్ద ఈ నెల 12న నిర్వహించనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జిల్లా నఉండి ప్రజలు వీక్షించేందుకు 17ప్రదేశాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు.సోమవారం ఉదయం సీఎంగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పా టుపై నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యంలో అధికారులతో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ వికాస్ మర్మత్ సమావేశం,సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని లైవ్‌స్ట్రీమింగ్ ద్వారా వీక్షించేందుకు నియోజకవర్గంలోని రెండు ఎంపిక చేసిన ప్రదేశాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని,మండపాల్లో తాగునీరు,స్నాక్స్ అందించేందుకు ఏర్పాటు చేయా లని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 17ప్రదేశాల్లో ఈ లైవ్‌స్ట్రీమింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సులు బయలుదేరనున్నట్లు చెప్పారు.ఒకొక్క నియోజక వర్గానికి 4బస్సులు చొప్పున జిల్లాలో 32బస్సులు కేటాయించామని,స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని,ఈ నెల 11వ తేదీ రాత్రి 10గంటలకల్లా బస్సులు బయలుదేరేలా ముందస్తు సమన్వయం చేసుకుని ఈ నెల 11వ తేదీ రాత్రి 10గంటలకల్లా బస్సులు బయలుదేరేలా ముందస్తు ఏర్పాట్లు చే యాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ నెల 12వ తేదీ ఉదయానికి బస్సులు గుంటూరు చేసుకుంటాయని,అక్కడ కళ్యాణ మండపంలో ఫ్రెష్‌అప్ అవ్వడానికి,అల్పాహారం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.పాసులు కలిగిన వారిని మాత్రమే బస్సుల్లో ఎక్కించాలని,పాసులను స్థానిక ఎమ్మెల్యే అందిస్తారని చెప్పారు.అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు 10వతేదీ నుండి 12వ తేదీ వరకు విద్యుత్ దీపాలను అమర్చి అందంగా ము స్తాబు చేయాలన్నారు.

అధికారులందరూ సమన్వ యంతో పనిచేసి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకా రానికి సంబంధించి ఏర్పాట్లను ఎటువంటి లోటు పాట్లు లేకుండా చేపట్టాలని ఆదేశించారు.ఈ వీడి యో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ సేదు మా ధవన్,డిఆర్‌వో లవన్న,డిఆర్‌డిఎ,ద్వామా పీడీలు సాంబశివారెడ్డి,వెంకట్రావు,ఆర్టీసీ ఆర్ఎం శేషయ్య ,ఎంపిడివోలు,తహశీల్దార్లు,పాల్గొన్నారు.

ఇక సోమిరెడ్డికి పూర్వవైభవం..

మనుబోలు, జూన్ 10, ప్రభాతవార్త సర్వేపల్లి నియోజకవర్గంలో 2024 మే13వ తేదీ జరిగిన ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఓడించిన తెలుగుదేశం కూటమి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజయంతో రాబోవు రోజుల్లో ఆయనకు పూర్వ వైభవం రానుంది. నాలుగు సార్లు ఓడిపోయాడనే అపవాదు నుండి సోమిరెడ్డి గెలిచి తను ఏంటో నిరూపించుకున్నారు. సోమిరెడ్డిని గెలిపించి ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు, వైకాపా అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని సోమిరెడ్డి ఓడించడం సాధ్యం కాదని అపవాదును చెరిపి వేశాడు. సోమిరెడ్డి గెలవడం వెనుక గత ఐదు సంవత్సరాల అవిశ్రాంత పోరాటాలు, ఉద్యమాలు పట్టువదలని విక్రమార్కుడిని మరిపించాయి. సర్వేపల్లి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా టికెట్ రావడం కూడా గగణం అవుతున్న సమయంలో మూడో విడత జాబితాలో సోమిరెడ్డికి టికెట్ ఇచ్చారు. ఈసారి తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా గెలిచి తన సత్తా చాటాడు. కాకాణిపై సోమిరెడ్డి గెలవడం వెనుక గత ఐదు సంవత్సరాలుగా సోమిరెడ్డి చేసిన పోరాటాలు, ఉద్యమాలు ఊతమిచ్చాయి. చావోరేవో చందంగా సోమిరెడ్డి కాకాణిపై ఎదురు దాడికి దిగడం, కాకాణి చేసే అక్రమాలు, ఇసుక దోపిడి, తెల్లరాయి దోపిడి, కృష్ణపట్నం పోర్టు టెర్మినల్ తొలగింపు, పొదలకూరు మండలంలో దళితుల హత్య వంటి ఆరోపణలను, విమర్శలను చేస్తూ ఉక్కిరిబిక్కిరి చేశాడు. ప్రతినిత్యం కాకాణిని టార్గెట్ చేసి పక్కలే బల్లెంలాగా తయారయ్యాడు. అలాగే కాకాణి గోవర్ధన్‌రెడ్డి కూడా సోమిరెడ్డిని తక్కువ చేసి మాట్లాడి నిర్లక్ష్యం చేయడం, తరచూ సోమిరెడ్డి నాలుగు సార్లు ఓడిపోయాడని హేళన చేయడం, నియోజకవర్గంలోని ప్రజలకు సానుభూతికి దోహదపడ్డాయి. బాబుషూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో సూపర్‌సిక్స్ పథకాల గురించి సోమిరెడ్డి చెప్పుంటే కాకాణి గోవర్ధన్‌రెడ్డి వాటిపైన బాబుకు షూరిటీ, సోమిరెడ్డి టికెట్‌కు గ్యారంటీ లేదని పలు సభల్లో వ్యంగస్త్రాలు సందించాడు. ఈ విధమైన కాకాణి ఆరోపణలతో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలిచి నవ్వినా నాపచేనే పండిందని నిరూపించాడు అని నియోజకవర్గ టీడీపీ నాయకులు చెప్తున్నారు. అలాగే సూర్యుడి తూర్పున ఉదయించడం ఎంత నిజమో, పడమర అస్తమించడం ఎంత వాస్తవమో వైకాపా గెలవడం అంత ఖాయమని కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ప్రచారంలో చెప్పడం గమనార్హం. ఎన్నికలు జరిగిన అనంతరం తాను 58వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తానని వాట్సప్‌లలో మెసేజ్ పోస్టు చేశాడు. రెండు సార్లు నియోజకవర్గంలో సోమిరెడ్డిని ఓడించానని, మూడో సారి కూడా తనదే గెలుపు అని ప్రచారం చేశాడు. ఈ పదేళ్లలో టీడీపీకి చెందిన ప్రముఖ నేతలను కాకాణి తన వైపుకు తిప్పుకుని సోమిరెడ్డిని బలహీన పరిచాడు. అయినప్పటికి సోమిరెడ్డి ఉన్న నేతలనే భుజం తట్టి తన ప్రచారంలో, తన పోరాటంలో తన ఉద్యమంలో ఉపయోగించుకున్నాడు. మనుబోలులో జరిగిన రాష్ట్ర స్థాయి రైతు పోరు, చంద్రబాబునాయుడిని అరెస్టు చేసి జైల్లో పెట్టినప్పుడు చంద్రమోహన్‌రెడ్డి చేసిన ఉద్యమం, దీక్షలు ఎన్నికల విజయంలో కీలక పాత్ర పోషించాయి. కాకాణిని ఎదుర్కోవడంలో ఎక్కడా జంకు బంకు లేకుండా సోమిరెడ్డి చేసిన విమర్శలు, బ్రో బ్రో అని సంబోదిస్తూ రాష్ట్రంలో వ్యవసాయ శాఖను మూతవేశావంటూ విమర్శిస్తూ తమదైన రాజకీయ ఆరోపణలతో ఇరకాటంలో పెట్టాడు. సర్వేపల్లి నియోజకవర్గం ఏర్పడిన తరువాత నాలుగుసార్లు ఓడిపోయామనే అపవాదును దిగమింగుకుని ఎట్టకేలకు చంద్రమోహన్‌రెడ్డి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఓడించి రాష్ట్రంలో సంచలనం సృష్టించాడు. రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టి కాకాణిని ఓడించిన సర్వేపల్లి నియోజకవర్గంపైనే కేంద్రీకృతమైంది. రాష్ట్రంలో ఇప్పుడు సంచలన లీడర్ సోమిరెడ్డికి జయహో చంద్రమోహన్‌రెడ్డి అంటున్నారు. నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తిరుగులేని రాజకీయ యోధుడిగా నిరూపించుకున్నాడు. బుధవారం జరిగే ప్రమాణ స్వీకారంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తారని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు. చంద్రమోహన్‌రెడ్డి అంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఎంతో నమ్మకం అని, మళ్లీ ఆయనకు వ్యవసాయ శాఖ ఇస్తారని, గంపెడు ఆశతో ఉన్నారు. కూటమి అభ్యర్థిగా గెలిచిన చంద్రమోహన్‌రెడ్డికి పూర్వ వైభవం వస్తుందని బీజేపీ, జనసేన నాయకులు గంటాపథంగా చెప్తున్నారు.

సిద్ధిలేశ్వరకోన నీటిగుండంలో గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం

రాపూరు,జూన్10ప్రభాతవార్త రాపూరు..చిట్వేలి ఘాట్ రోడ్డులోని సిద్ధిలేశ్వరకోన నీటిగుండంలో ఆదివారం మద్యాహ్నం గల్లంతైన యువకుడు మహీంద్రా(18),మృతదేహం సోమవారం దొరికింది .నెల్లూరు మూడవ మైలుకు చెందిన కాటూరు సురేష్ పెద్ద కుమారుడైన మహీంద్ర ఈ ఏడాది నెల్లూరులోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియట్ పూర్తి చేశాడు. తన స్నేహితులతో కలసి సరదాగా గడిపేందుకు సిద్ధిలేశ్వరకోనకు వచ్చి ఇక్కడ నీటిగుండంలో మునుగుతూ ప్రమాదవశాత్తూ నీటి గుండంలో గల్లంతైనాడు. స్నే హితులు ఇచ్చిన సమాచారంతో గాలింపు చర్యలు చేపట్టిన ఎస్ఐ మాల్యాద్రి గజ ఇతగాళ్ల సహాయం తో నిటిగుండం నుండి మహీంద్రా మృతదేహాన్ని బ య టకు తీసి

పోస్టుమార్టం నిమిత్తం రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉదయం 12 గంటలైనా తెరుచుకోని ప్రభుత్వ కార్యాలయాలు

బిట్రగుంట, జూన్ 10 ప్రభాతవార్త : మండల కేంద్రమైన బోగోలులోని ప్రభుత్వ కార్యాలయాలు మధ్యా హ్నం 12 గంటలైనా కూడా సోమవారం తలుపులు కూడా తీయకుండా తాళాలు వేసి వున్న దృశ్యాలు కంట పడ్డాయి. ఎన్నికల హడావుడి పూర్తయిన తర్వాత వివిధ కార్యాలయాలకు పనుల నిమిత్తం వెళ్లిన ప్రజలకు ఈ దృశ్యాలను చూసి నివ్వెరపోయారు. గత మూడు నెలలుగా ఎన్నికల కోడ్ అమలులో వుండటంతో సోమ వారం జరిగే గ్రీవెన్స్ డే రద్దు చేయబడింది. అయితే ఈ సోమవారం పలు పనుల నిమిత్తం కార్యాలయా లలో మండల స్థాయి అధికారుల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు విన్నవించకోవాలని వెళ్లితే తలుపులకు తాళా లు వేసి వుండటాన్ని చూసి నిర్ఘాంతిపోయారు. ఉదయం 11.30 గంటల వరకు మండల వ్యవసాయ శాఖ కార్యాలయం, మండల విద్యావనరుల కేంద్రం, మండల పరిషత్ కార్యాలయం మూసివేసి వున్నాయి. ఇకనై నా ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయ పనివేళలలో మండల స్థాయి అధికారులు విధిగా ప్రజలకు అం దుబాటులో వుండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజానీకం విజ్ఞప్తి చేస్తుంది. సుదూర గ్రామాల నుండి ఎంతో వ్యయప్రయాసాలతో వచ్చి అధికారులను కలిసి తమ మొర వినిపించుకోవాలనుకుంటే వారు అందుబాటులో లేకపోవడం విచారకరమని అంటున్నారు. అంతేకాకుండా పలు గ్రామాలలో సచివాలయాలలో సిబ్బంది సకాలంలో హాజ రుకావడం లేదని విమర్శలు వస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచిచూడాల్సిందే.

ఆదరణ కేంద్రంలో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

బిట్రగుంట, జూన్ 10 ప్రభాతవార్త : బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వ ర్యంలో నిర్వ హించబడుతున్న ఆదరణ కేంద్రంలో సోమ వారం హిందూపురం శాసనసభ్యులు, సినీ హీరో నందమూరి బాలకృష్ణ జన్మదినోత్స వాన్ని నందమూరి బాలకృష్ణ అభిమాన సం ఘాలు ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా కేక్‌ను కట్ చేసి బిర్యానీ ప్యాకె ట్లు అనాధలకు పంపిణీ చేశారు. నందమూరి బాలకృష్ణ ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదినోత్స వాలు జరుపుకోవాలని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించడం తో పాటు రాజకీయాలలో ఉన్నత పదవులు అలంకరించాలని అభిమాన సంఘం ఆకాంక్షించింది. ఈ కార్యక్ర మంలో జిల్లా నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు వై.రవితో పాటు ఆవుల సురేష్, కావలికి చెందిన ఉప్పాల శ్రీనివాసరావు, పలు మండలాల నుంచి వచ్చిన బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

కావలి మున్సిపల్ కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

కావలి, జూన్ 10 ప్రభాతవార్త : మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ ప్రలోభాలకు లొంగి, ఆశపడి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారని 27 మంది కొత్తవారిని మున్సిపల్ కార్మికులుగా చేర్చుకో వడం చట్టవిరుద్ధమని ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్ చేశారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చట్టబద్ధత లేకుండా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ అనుమతులు లేకుండా 27 మంది మున్సిపల్ కార్మికులను విధుల్లోకి తీసుకునే అధికారం మున్సిపల్ కమిషనర్‌కు లేదని తెలిపారు. 27 మంది కొత్తవారిని మున్సిపల్ కార్మికులుగా చేర్చుకొని వారిలో పది మందికి జీతాలు రాయడం చట్టవిరుద్ధమన్నారు. మున్సిపల్ కార్మికులుగా కొత్తవారిని చేర్చుకోవాలంటే మున్సిపల్ తీర్మానం వుండాలన్నారు. అలాకాని యెడల మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో తీర్మానించి ఆ జాబితాలో జిల్లా ఆప్కాస్‌కు పంపించాలన్నారు. ఆప్కాస్‌లో ఆమోదించి జిల్లా కలెక్టర్ పరిశీలించాక రాష్ట్ర ఆప్కాస్‌కు పంపించాలన్నారు. అక్కడ ఆమోదించి ప్రభుత్వ అనుమతి తీసుకుంటారన్నారు. ఇది ఏమి లేకుం డా మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ 27 మంది కార్మికులను చేర్చుకొని వారికి జీతాలు ఎలా రాస్తారని ప్రశ్నించారు. ఈ జాబితాకు సంబంధించి జిల్లా ఆప్కాస్‌లో సమాచారం తీసుకున్నామన్నారు. ఈ పేర్లు అక్కడ లేవని తెలిపారన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వాన్ని మోసం చేయడమేనన్నారు. ఈ విషయం పై ఏర్పడనున్న నూతన ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు. త్వరలో కోర్టుకు వెళుతామని దామా అంకయ్య హెచ్చరికలు చేశారు. ఇప్పటి వరకు కావలి మున్సిపాల్టీలో ఎవరి పాటికి వారు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారని తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, ఎఐటియుసి గౌరవాధ్యక్షుడు చేవూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

నిజమైన హీరో బాలకృష్ణ

నెల్లూరు, జూన్ 10, ప్రభాతవార్త – వైద్యం : ప్రముఖ తెలుగు సినీ నటుడు తెలుగుదేశం పార్టీ హిందూపురం శాసనస భ్యుడు బాలకృష్ణ నిజమైన హీరో అని అందుకు నిదర్శనం ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు లేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మ వరం సుబ్బారావు కొనియాడారు. సోమవారం నగరంలోని గుప్తా పార్కు సెంటర్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలను, ఆ డివిజన్ మాజీ కార్పొరేటర్ ధర్మవరం గణేష్ కుమార్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మవరం సుబ్బారావు పాల్గొని కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ బాలకృష్ణ సినిమాల్లోనే కాక నీ జీవితంలో కూడా తెలుగుదేశం పార్టీ తరపున హిందూపురంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి చారిత్రాత్మకంగా మూడోసారి ఘన విజయాన్ని సాధించాడన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా హిందూపూర్‌లో అఖండ విజయం సాధించిన బాలకృష్ణ హార్ధిక శుభాకాంక్షలు తెలుపుతున్నానని సుబ్బారావు అన్నారు. బసవతారకం హాస్పిటల్ చైర్మన్‌గా నిత్యం ప్రజా సేవచేస్తున్న భారతదేశంలో ఏకైక నటుడు, రాజకీయనాయకుడు అంటే అది మా బాలకృష్ణ ఒక్కడేనన్నాడు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ కోసం అనంతపురం, బెంగళూరు ఆసుపత్రులకు వెళ్లేవారు కష్టాలు చూసి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసిన ఘనత మా బాలయ్యబాబుదని, అందుకే ఆయన లెజెండ్, గాడ్ ఆఫ్ మాసస్‌గా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ గణేష్ కుమార్ ఎనికిపాటి చెంగయ్య, కల్వకుంట భాస్కర్, రెహమాన్, మహంకాళి వెంకటరమణయ్య, సిద్ధకళాచారి, సీమకుర్తి వెంకటేశ్వర్లు, మునిశేఖర్, పద్మబాయి, కంచి కృష్ణ, వీరమల్లు చంద్ర, మునికృష్ణ ఆర్మాట్ శ్రీనివాసులు, రాధాకృష్ణ, సారిక, ఏజాజ్, పిల్లా ప్రసాద్, మహిళలు, యూత్ టీం, నందమూరి అభిమానులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేశారు.

గుణాత్మక విద్య అందించాలి : ఎంఈఓలు

ఉలవపాడు, జూన్ 10, ప్రభాతవార్త : గుణాత్మక విద్య అందించడమే ధ్యేయంగా పని చేయాలని ఉలవ పాడు మండల విద్యాశాఖాధికారులు ప్రసాదరావు, రమణయ్యలు తెలిపారు. ఉపాధ్యాయులు బాధ్యతాయు తంగా అంకితభావంతో పనిచేయాలని చెప్పారు. సమయానికి స్కూల్‌కు చేరుకొని విద్యార్థులకు విద్యనందిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలతో పాటు ప్లేగ్రౌండ్ స్థలం తప్పనిసరి అన్నారు. పాఠశాలలకు సమీపంలోనే ప్లేగ్రౌండ్ ఉండాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్లేగ్రౌండ్ లేకపోయినా, సరైన మౌలిక సదుపాయాలు కల్పించకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధిక ఫీజులు వసూళ్ళు చేసినట్లు తల్లిదండ్రులు తమ దృష్టికి తీసు కువస్తే తక్షణమే పాఠశాల అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఫీజుల వివరాలు పాఠశాలలో ప్రదర్శించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు, బ్యాగులు, అంగడి పెట్టి అమ్మకాలు సాగిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందితే చర్యలు చేపడతామన్నారు. బడి బస్సుల భద్రతపై ట్రాన్స్‌ఫోర్ట్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కండిషన్లో లేని బస్సులను రద్దు చేయాలని కోరారు.

బీసిజీ వ్యాక్సిన్ ద్వారా క్షయ వ్యాధి నివారణ

రాపూరు,జూన్10ప్రభాతవార్త : బిసిజీ వ్యాక్సిన్ వేయించు కోవడం ద్వారా క్షయ వ్యాధిని నివారించవచ్చని రాపూరు పిహెచ్‌సి వైద్యురాలుడాక్టర్ సుదర్శనమ్మ తెలిపారు. సోమవారం ఆమె రాపూరులో బిసిజీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 10వేల మందికి ఈ వ్యాక్సిన్‌ను వేయాలని నిర్ణయించ డం జరిగిందన్నారు. మే 16వ తేది నుండీ ఈ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గురువారం ఈ వ్యాక్సిన్‌ను వేయడంజరుగుతుందన్నారు. ఆరోగ్యకార్యకర్తలు,ఆశాలు, వారి పరిధిలో టీకాకు అర్హులైన ప్రతి ఒక్కరికి టీకాను ఇప్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అబ్దుల్ సల్మాన్,సుప్రజ,కాంతమ్మ, హరిత,సురేఖ,అశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, 104 సిబ్బంది వున్నారు.

మోటార్ బైక్ లారీ ఢీ : ముగ్గురికి తీవ్రగాయాలు

కోవూరు, జూన్ 10 ప్రభాతవార్త : కోవూరులోని జాతీయ రహదారి రామన్నపాలెం గేట్ సమీపంలో సోమవారం కావలి వైపు నుంచి నెల్లూరుకు వస్తున్న మోటార్ బైక్ ముందుగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసే సమయంలో వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో మోటార్ బైక్‌పై ప్రయాణిస్తున్న దువ్వూరు గ్రామానికి చెందిన ప్రణయ్, కిట్టు, పండులకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడ్డ ముగ్గురిని నెల్లూరు ఆస్పత్రికి తరలించారు. వీరిలో పండు పరిస్థితి ప్రమాదకరం గా ఉందని పోలీసులు భావిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ పరిశీలించి ప్రమాదానికి కారణమైన లారీని కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రైవేట్ పాఠశాలల వసతులపై ఆరా

కోవూరు, జూన్10ప్రభాతవార్త : కోవూరు మండలంలో ఉన్న గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్ట ప్రకారం ఏయే వసతులు ఉన్నాయి అనే విషయంపై మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ సోమవారం కోవూరులోని పలు ప్రైవేట్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో విద్యార్థులకు సంబంధించి ఏయే వసతులు ఉన్నాయి.. క్రీడా ప్రాంగణం , అగ్నిమాపక పరికరాలు తదితర విషయాలపై ఈ పరిశీలనలో నిశిత పరిశీలన చేపట్టారు. మొత్తం నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారులకు పంపేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.

చైర్మన్ పదవికి రాజీనామా

కోవూరు, జూన్10ప్రభాతవార్త : కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు నీలపరెడ్డి హరిప్రసాద్‌రెడ్డి మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పదవికి సోమవారం రాజీనామా చేశారు. రాష్ట్రంలో వైసీపీ ఘోర పరాజయం కావడం, కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డి ఓడిపోవడంతో తీవ్ర నిరాశకు గురై తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి

కోవూరు, జూన్10ప్రభాతవార్త : గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సలహా లు, సూచనలు పాటిస్తూ పౌష్టికా హారం తీసుకోవాలని జిల్లా అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ ఖాదర్‌వలి తెలి పారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమ వారం పీఎంఎస్ఎంఏ కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పండ్లు, చిక్కీలు, ప్రోటీన్ పౌడర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు తప్పనిసరిగా ఆకుకూరలు పాలు, పండ్లు, ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారం కూడా ఎక్కువగా తీసుకోవాలని ఈ సం దర్భంగా ఆయన సూచించారు. పౌష్టికాహారం సక్రమంగా తీసుకోకపోతే కాన్పు సమయంలో ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన గర్భవతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, సీహెచ్‌వో నరసమ్మ, పీహెచ్ఎన్ కృష్ణమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు ఎస్‌కే ఇలియాజ్,ఉమామహేశ్వరి,ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు ఉన్నారు.

క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలి

కోవూరు, జూన్10ప్రభాతవార్త : దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతు న్న రోగులు క్రమం తప్పకుండా మం దులు వేసుకోవాలని లేని పక్షంలో ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుం దని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, తెలిపారు. కోవూరు మండలంలే గుంటపాడు గ్రామంలో సోమవారం ఎఫ్ ఈసీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రస్తుతం ఈ వేసవి సీజన్‌లో గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అదేవిధంగా వృద్ధులు ఈ వేసవిలో బయట తిరగకుండా ఆరోగ్య సిబ్బంది సలహాలు, సూచనలు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు ఉన్నారు.

నగరాభివృద్ధి నారాయణ, వీపీఆర్‌లకే సాధ్యం

నెల్లూరు, జూన్ 10, ప్రభాతవార్త – వైద్యం : సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భారీ విజయాన్ని సాధిచ డం చాలా సంతోషంగా ఉందని తెలుగు యువత జిల్లా అధ్యక్షులు తిరుమల నాయుడు తెలిపారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా డాక్టర్ పొంగూరు నారాయణ, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు విజయం సాధించిన సందర్భంగా టిడిపి నాయకులు పత్తి జయరామయ్యనాయుడు ఆధ్వర్యంలో నెల్లూరు నగరం 10వ డివిజన్ ఉస్మాన్ సాహెబ్ పేటలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదుట 108 టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించారు. నెల్లూరు స్మార్ట్ సిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, నిరుపేదలకి టిడ్కో గృహాలు ఇవన్నీ ఒక్క ఎమ్మెల్యే పొంగూరు నారాయణకే సాధ్యమని తిరుమలనాయుడు తెలిపారు. అదే విధంగా కేంద్రం నఉంచి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పెద్ద మొత్తంలో నిధులు తతీసుకువచ్చి నెల్లూరు జిల్లాని అభివృద్ధి పథంలో నిలుపుతారన్నారు. నెల్లూరులో టిడిపి క్లీన్ స్వీప్ చేయడం ఓ చారిత్రాత్మక విజయం అని అన్నారు. తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

గుడ్లూరు, జూన్ 10, ప్రభాతవార్త : గుడ్లూరు బాల కృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో గుడ్లూరు సెంటర్లో సినీ నటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బాలయ్య ఫ్యాన్స్ కేక్‌ను కట్ చేశారు. భారీగా విచ్చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాల య్య అభిమానులతో టీడీపీ కార్యాలయం కిక్కిరిసింది. పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. భారీగా రోడ్డుపైకి వచ్చి టపాసులు కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. పువ్వాడి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వారసునిగా క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్‌గా, సినీ నటుడిగా హిందూపూర్ ఎమ్మెల్యేగా బాలకృష్ణ ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నారన్నారు. ఆయన మరెన్నో పదవులు అలంకరించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల జన్మదిన వేడుకలను కూడా తప్పనిసరిగా జరపాలని ఆయన కోరారు. రావూరు వేణు, హజరత్, సీతారామయ్య, పర్వతనేని శివ, రమణయ్య, శ్రీకాంత్, మేకపోతుల రాఘవులు, కొత్తపేట పద్మ, పెద్దఎత్తున నందమూరి అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

జలదంకి,జూన్10,ప్రభాతవార్త : సినీ నటుడు హిందూపురం ఎంఎ ల్ఏ నందమూరి బాలకృష్ణ జన్మ దిన వేడుకలు సోమవారం జల దంకిలోఘనంగా జరిగా యి .స్తానిక ఎన్‌డిఏ కార్యాలయానికి నందమూరి అభిమానుల, కూట మి నేతలు బారీసంఖ్యలో తరలి వచ్చి సంబరాలలో పాల్గొన్నారు.కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు.నందమూరి వంశాంకురం,నటసింహం బాలయ్యబాబు జిందాబాద్ అంటు నినాదాలు చేశారు.ఇలాంటిపుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటు అటు సినీరంగం,ఇటు రాజకీయ రంగంలో మకుటంలేని మహరాజుగ వెలుగొందాలని ఆక్షాంక్షించారు. అనంతరం నేతలు మాట్లాడుతు యువరత్న 64వ జన్మదినం జరుపుకోవడం తమకు ఎంతో ఆనంద దాయ కమన్నారు.తండ్రికి తగ్గ తనయుడుగబాలయ్యబాబు ప్రజల మనిషిగ వెలుగొందడం సంతోషమన్నారు.హాట్రిక్ హీరో ఎన్‌బికె అంటు శ్లాఘించారు.ఈకార్యక్రమంలో పులిగుంట మధుమోహన్‌రెడ్డి,నిమ్మలపల్లి రామ చైతన్య,గంటా అశోక్,డాక్టర్ నిమ్మకాయల మురళి,అన్నవరం రామకృష్ణారెడ్డి,కోర్శిపాటి మధవరెడ్డి,కొర్రపాటి రామారావు,కాకాని మాల్యాద్రి,ఉప్పుటూరి సుధీర్,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు, జ్ఞానాభివృద్ధికి లోగిళ్ళు

బుచ్చి జూన్ 10 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలంటే మీబిడ్డల " జ్ఞానానికి సానపెట్టే మరో చంద్రశాల" అని డాక్టర్ చీదరాల చెన్నయ్య చెప్పా రు. నారాయణపురం (దక్షణమిట్ట) గ్రా మంలో ఆయన ఇంటింటికి తిరిగి పిల్ల ల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన పిల్లలకు ప్రభుత్వం బుక్స్,యూనిఫాంలు, మంచి విద్య అ న్ని ఇస్తుందని ఆయన వివరించారు. ఎంతో మంది మేధావులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఉన్నత స్థితికి ఎదిగారని ఆయన వివరించారు. తల్లిదండ్రులకు తప్పకుండా పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆయన కోరారు. పాఠశాల కమిటి సభ్యులు పాల్గొన్నారు

కావలి పిజి సెంటర్ విశ్రాంత ఆచార్య దశరథరామిరెడ్డికి అంతిమ వీడ్కోలు

కావలి రూరల్, జూన్ 10 ప్రభాతవార్త : కావలిలోని విక్రమ సింహపురి యూనివర్శిటీ పిజి సెంటర్ విశ్రాంత ఆచార్య బత్తిన దశరథరామిరెడ్డి సోమవారం స్వర్గస్తులైనారు. ఆయన కావలి పిజి సెంటర్‌లో సుమారు 45 సంవత్సరాలు విశేష సేవలందించారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. కావలి పిజి సెంటర్ స్పెషలాఫీసర్ వీరారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు దశరథరామిరెడ్డి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి ఘనంగా నివాళులర్పించారు. యునివర్శిటీ అధికారులు, ఆయన శిష్యులైన ఆచార్యులు, విద్యార్థులు,బంధువులు అంతిమయాత్రలో పాల్గొని వీడ్కోలు పలికారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ప్రజలు అవస్థలు

అల్లూరు, జూన్ 10 ప్రభాతవార్త : అల్లూరు నగర పంచాయతీలో ఇటీవల కురిసిన వర్షాలతో కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లేక ప్రజ లు నానా అవస్థలు పడ్డారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టి చేతు లు దులుపుకుంటున్నారని ప్రజలు విమర్శి స్తున్నారు. అల్లూరు వాటర్ ట్యాంక్ వద్ద ఓవర్ లోడ్ వల్ల విద్యుత్ తీగలు సరిగా లేక లోవోల్టేజి విద్యుత్ గృహోపకరణాలు కాలిపోతున్నాయని వాపోతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టి నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని అల్లూరు వాటర్‌ట్యాంక్ వున్న ప్రజలు కోరుతున్నారు.

కారుఢీకొన్న ఆయిల్ ట్యాంకర్ గేదె మృతి

సంగం జూన్ 10 ప్రభాతవార్త : సంగం కొండమలుపు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ముందు వెలుతున్న గేదెలను తప్పించబోయి సిమెంట్ ట్యాంకర్ కారు వెనుక బాగంలోలో ఢీకొట్టి బోల్తా పడిపో యింది.ఈ సంఘటనలో గెదేమృతి చెం దింది. డ్రైవర్‌కి స్వల్పగాయాలు అ య్యా యి.పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

అనంతసాగరం, జూన్10, ప్రభాతవార్త : అనంతసాగరం మండలం పాతాళపల్లిలో సోమవారం ఆగ్నేష్ మల్టీపర్పస్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 20మంది వి ద్యార్థులకు ఆర్థికసాయమందజేశారు. సొసైటీ అధ్యక్షుడు కానగల వెంకటరమణయ్య తల్లి ఆగ్నేశమ్మ వర్థంతి సందర్భంగా 20మంది పేద విద్యార్థులకు చదువుల నిమిత్తం ఆర్థికస హాయాన్ని పాతాళపల్లి మాజీ సర్పంచ్ చల్లా సంపూర్ణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు చల్లి వెంకటర మణారెడ్డిలు అందజేశారు. కానగల వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం నిరుపేద విద్యార్థులకు ఆర్థికసాయం అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు పాల్గొన్నారు.

బిజెపి నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక

చేజర్ల జూన్ 10 ప్రభాతవార్త : చేజర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో సోమవారం మండల బిజెపి అధ్యక్షులు గుండాల విజయబాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నూతన కార్యవర్గ సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి దళిత మోర్చ మం డలాధ్యక్షులుగా ఎల్లంటి శ్రీనివాసులు, అలాగే బిజెపి మండల దళితమోర్చ ప్రధాన కార్యదర్శిగా నేలటూరు జైరామయ్యను ఎంపిక చేశారు. అనంతరం మండల బిజెపి అధ్యక్షులు మాట్లాడుతు బిజెపి సిద్ధాంతాలతో నచ్చి భారతీయ జనతాపార్టీలో పార్టీలో పలువురు చేరడం జరిగిందని అన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమపథకాలు పేద ప్రజలకు అందజేస్తున్నారిన అన్నారు. వరుసగా మూడో సారి దేశంలో ప్రధానమంత్రి కావడంత గర్వనీ యంగా ఉందని అన్నారు. మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి అందరు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపినాయకులు రాష్ట్ర కిసాన్‌మోర్చ కార్యవర్గ సభ్యులు కుంకుబాలయ్య నాయుడు, బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు బత్తల కృష్ణయ్య, బిజెపి జిల్లా కిసాన్‌మోర్చ ఉపాధ్యాక్షులు నారాయణరెడ్డి,బిజెపి సీనియర్‌నాయకులు తెల్లపాటి వెంకటరామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గత పాలకుల శాపమే గిరిజనులకు ఈ దుస్థితి

ముత్తుకూరు,జూన్10,ప్రభాతవార్త : మండలంలో పరిశ్రమలు వస్తే తమ బిడ్డల భవిష్యత్తు బాగుం డటంతోపాటు వారికి ఉద్యోగాలు వస్తాయనే ఆశతో రైతులు పరిశ్రమలకు భూములు ఇస్తే ఆ రైతు బిడ్డలకు ఉద్యోగాలు శాపంగా మారాయని టిడిపి నాయకులు ముత్తు కూరు మండలంలోని ఏపిజెన్కో యాష్ ప

వేమిరెడ్డి దంపతుల విజయం,అభివృద్ధికి శ్రీకారం

బుచ్చి జూన్ 10 ప్రభాతవార్త నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు శాసనసభ్యురాలుగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఇద్దరి విజయం జిల్లాకు.కోవూరు నియోజకవర్గం అభివృద్ధికి శ్రీకారం చుట్టడమేనని జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు కొనియాడారు.జొన్నవాడలో గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య నేతృత్వంలో జరిగిన టిడిపి విజయోత్సవ ర్యాలీలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న రోజులలో పార్టీలకు అతీతంగా వేమిరెడ్డి దంపతులు అభివృద్ధి చేస్తారని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా,కేంద్రంలో నరేంద్రమోడి ప్రధాన మంత్రిగా ఈ రాష్ట్రం కూడా అనూహ్యరీతిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు,అనంతరం మండలనాయకులు బత్తల హరికృష్ణ మాట్లాడుతు ఈవిజయం ప్రజావిజయం అని ఆయన అభివర్ణించారు. రాక్షస పాలనకు చరమగీతం పాడి ప్రజలు మంచి పరిపాలనకు స్వాగతం పలికారని ప్రశంసించారు. అలాగే ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఘన విజయం సాధించడం ఈ నియోజకర్గానికి శుభపరిణామమని అన్నారు. అవినీతి రహిత నియోజకవర్గంగా కోవూరు నియోజకర్గం అభివృద్ధి చెందడం తధ్యమని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య,ఉమయ్య స్వామి గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో నాయకులు కందికట్టు పెంచలయ్య,ఉమయ్యస్వామి, సింగిరిప్రసాద్, ముంగర సుధాకర్, శ్రీశైలం శ్రీదర్‌స్వామి, వెంకటరత్నం, మద్దిశెట్టి శ్రీనయ్య, నరసిం హులు,పురిణిహరి,సుబ్బారావు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.గ్రామంలో డిజె సాంగ్స్‌తో యువకులు కోలహలంగా బాణాసంచిని కాలుస్తు విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు.

ఆకట్టుకున్న సంయుక్త నృత్యోత్సవం

కావలి రూరల్, జూన్ 10 ప్రభాతవార్త : సంయుక్త నృత్య కళానిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత ఆధ్వర్యంలో కావలి వాయునందన ప్రెస్ రోడ్డులోని శ్రీ శ్రీనివాస కళ్యాణమండపంలో కూచిపూడి, జానపద నృత్యోత్సవం అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ నృత్యోత్సవంలో కావలి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, రోహిణీ ఆక్వా నీడ్స్ అధినేత వేలూరు జయచంద్రనాయుడు సమర్పించిన శ్రీ శ్రీనివాస-పద్మావతి దేవి కళ్యాణ నృత్య రూపకం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ఫేమ్ అప్పారావు పాల్గొని మాట్లాడారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా దత్తత తీసుకున్న 22 మంది విద్యార్థులను కలవడం, వారికి దాతలు ఇచ్చిన నిత్యావసర వస్తువులు అందజేయడం తనకెంతో సంతోషంగా వుందన్నారు. సంయుక్త నృత్య కళానిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. చిన్నారులు నృత్యాలు ఎంతో చక్కగా చేయడం జరిగిందని పిల్లలకు ఆశీస్సులు తెలియజేశారు. సంయుక్త సేవా సంస్థ చేస్తున్న సేవలకు తనవంతు సహాయ సహకారాలు వుంటాయన్నారు. ఢీ, శ్రీదేవి డ్రామా కంపెనీ కొరియా గ్రాఫర్ శివ మాస్టర్ మాట్లాడుతూ సంయుక్త నృత్యోత్సవానికి ఆహ్వానించిన లిఖితకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో లిఖిత మాస్టర్ వద్ద నేర్చుకున్న ఓ నృత్యాన్ని అడిషన్స్ ప్రదర్శించాలని తెలిపారు. ఆ అడిషన్స్‌లో 200 మంది ప్రదర్శించారని అందులో 35 మంది మాత్రమే ఎంపికయ్యారని తెలిపారు. ఆ 35 మందిలో తాను కూడా వున్నానన్నారు. తనకు ఎంతో అద్భుతంగా నృత్యాన్ని నేర్పించిన లిఖిత మాస్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంయుక్త సేవా సంస్థకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయని తెలిపారు. నాట్య గురువు లిఖిత మాట్లాడుతూ అడిగిన వెంటనే సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. చక్కగా నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను అభినందించారు. అనంతరం శివ మాస్టర్, అప్పారావులను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ బి.సతీష్, వ్యాపా రవేత్త వేలూరు జయచంద్రనాయుడు, డాక్టర్ ఆనంద్ కుమార్, డాక్టర్ మాధవిలత, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ పి.శ్రీధర్, డాక్డర్ పి.శివప్రసాద్, డాక్టర్ రమ్య, జయంతి దంపతులు,గంధంప్రసన్నాంజనేయులు,పి.చిట్టిబాబు,సుజాతదంపతులు తదితరులు పాల్గొన్నారు.

నందమూరి బాలకృష్ణ చేస్తున్న సేవలు ప్రశంసనీయం

కావలి, జూన్ 10 ప్రభాతవార్త : ఎన్.టి.రామారావు వారసుడుగా, క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్‌గా, ప్రఖ్యాత సినీ నటుడుగా, హిందూపురం ఎమ్మెల్యేగా నందమూరి బాలకృష్ణ చేస్తున్న సేవలు ఎంతైనా ప్రశంస నీయమని, ఆయన అందరికి ఆదర్శమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) తెలిపారు.కావలిమునునూరులోని టిడిపి కార్యాలయంలో సోమవారం బాలకృష్ణ జన్మదిన వేడుకలు హోరెత్తాయి. భారీ కేక్‌ను ఎమ్మెల్యే కావ్య కట్ చేశారు. ఆయనే అభిమానులకు కేక్ అందజేశారు. ఒక్కసారిగా జై బాలయ్య అంటూ అభిమానులు చేసిన నినాదాలు ఆ ప్రాంతంలో మారుమోగాయి. టిడిపి నాయకులు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులతో టిడిపి కార్యాలయం కిక్కిరిసిపోయింది. ఓ పండుగ వాతావరణం తలపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య మాట్లాడారు. బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ నేత జ్యోతిబా బురావు నాయకత్వంలో ఇంత పెద్దఎత్తున తరలిరావడం ఉత్సాహంగా సంబరాలు జరపడం ఎంతో ఆనందంగా వుందన్నారు. నందమూరి బాలకృష్ణ మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటు న్నానన్నారు. ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రుల జన్మదిన వేడుకల్ని తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఈ జన్మదిన వేడుకలలో కావలి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి, బాలకృష్ణ ఫ్యాన్స్ వ్యవస్థాపకులు జ్యోతి బాబురావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, చవల రామకృష్ణ, ఏగూరి చంద్రశేఖర్, సన్నిబోయిన నారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

టిడిపి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ఉదయగిరి,జూన్10,ప్రభాతవార్త : మండలకేంద్రమైన ఉదయగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ ఆధ్వర్యంలో బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్,హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ ఎంతో మందికి సేవ చేసిన ఆయన ఆయన హిందూపురం ఎమ్మెల్యేగా మెజార్టీతో గెలుపొందడం సంతోషకరంగా ఉందన్నారు.టిడిపి పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు గారి కుమారుడు నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ అభిమానులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకుంటున్నారు.మైనార్టీ నాయకులు షేక్.రియాజ్,శివ,గ్యాస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

నెల్లూరు, జూన్ 10, ప్రభాతవార్త – వైద్యం : హిందూపురం ఎమ్మెల్యే, నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ 2019ఎన్నిల్లో టిడిపి ఓటమి తర్వాత కార్యకర్తలకు అండగా నిలబడింది కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అని ఆయన అన్నారు. తాను కష్టకాలంలో ఉన్న సమయంలో శ్రీనివాసులు రెడ్డి ఎంతో అండగా ఉన్నారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరాచక అంతమొందించేందుకు ఎన్నో పోరాటాలు చేసామని అజీజ్ భావోద్వేగ వ్యాఖ్యాలు చేశారు. అనంతరం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ మదిలో స్థానం సంపాదించుకోవడం ఆశామాషి కాదని, అది కోటం రెడ్డి శ్రీనివాసులు రెడ్డికే సాధ్యమని ఆయన అన్నారు. కాటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి త్వరలో మంచి పదవి రాబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి రాజకీయాల సమయంలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వద్ద సాయం పొందిన వారందరూ ఇప్పుడు మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపిలుగా ఉన్నారని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ఉండాలంటే శ్రీనివాసులు రెడ్డికి, అబ్దుల్ అజీజ్‌కి పార్టీలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దాని కోసం తాను కూడా సాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలని వేలాది మంది అభిమానుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయన అభిమానం ప్రేమను సంపాదించుకోవడం తనకు పూర్వ జన్మ సుకృతం అన్నారు. వచ్చే ఏడాది పదివేల మందితో నర్తకి సెంటర్‌లో ఆయన జన్మదిన వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా నటించిన సినిమాల్లోని డైలాగులతో ప్రదర్శించిన వీడియోలు సినిమాల్లోని డైలాగులతో ప్రదర్శించిన వీడియోలు అందరిలో ఉత్సాహాన్ని నింపాయన్నారు. చివరగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తనయుడు ప్రజయ్ సేనా రెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ వ్యక్తితం అంటే తమ కుటుంబానికి ఎంతో ఇష్టమన్నారు. తన తండ్రికి ఎలాంటి పదవులు లేని సమయంలోనే అక్కున చేర్చుకున్నారని గుర్తు చేశారు. తన తండ్రిలోని నిజాయితీని బాలకృష్ణ గౌరవించి దగ్గరకు తీసుకున్నారని బాలయ్యబాబు చేసే సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తన తండ్రిని నమ్ముకున్న కార్యకర్తల కోసం తాను కూడా సేవ చేసేందుకు సిద్ధం అన్నారు. వారంలో ఒక రోజు నిరుపేదల కోసం ఉచితంగా వైద్యం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మినాయుడు, కావలి టిడిపి సీనియర్ నేత సుబ్బానాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు సుజయ్ బాబు, జిల్లా ప్రధాన కిషోర్, కాకు మురళి రెడ్డి, ముఖ్య నేతలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బికె ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు వై. రవి, భాష, ఎన్. గిరి, టిడిపి నగర అధ్యక్షులు మావిడల మధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యుత్‌శాఖ ఏఇ మృతి

కలువాయి జూన్ 10 ప్రభాతవార్త : మండలకేంద్రమైన కలువాయిలో విద్యుత్ కార్యాలయం నందు విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ ఇన్‌చార్జి ఏఇ యశ్వంత్ (26) మృతి చెందిన విషయం కుటుంబసభ్యులలో, సహచర ఉద్యోగులలో,స్నేహితులలో తీవ్ర విషాదం నెలకొంది. ఆదివారం బెంగుళూరులో మోటార్ వైహికల్‌పై వెళుతు లారీని ఢీకొని మృతి చెందాడు. గత కొంత కాలం నుండి కలువాయిలో విద్యుత్‌శాఖ ఇన్‌చార్జి ఏఇగా పనిచేస్తు మండలంలో ప్రజల మన్ననలు పొందాడు. వృతి రిత్యా సకాలంలో వినియోగదారులకు అందుబాటులో ఉంటు ఆయన చేసిన సేవలు మరువలేనివని పై అధికారులు మండల ప్రజలు కొనియాడారు.

ఆనందోత్సాహాలతో టిడిపి విజయోత్సవ సంబరాలు

సంగం జూన్ 10 ప్రభాతవార్త : సంగం మండలం అన్నారెడ్డిపాళెం అరుంధతీయ వాడలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో విజయోత్సవ సంబరా లు నిర్వహించారు. టిడిపి నాయకుడు మెట్టు విజయకృష్ణారెడ్డిని, దువ్వూరు నా యకులు కోప్పోలు అమర్‌నాద్‌రెడ్డిని పూల మాలలు ఘనంగా సన్మానించారు. గ్రామం లో విజయోత్సవ ర్యాలీ ని నిర్వహించా రు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఈవిజయం ప్రజా విజయం అని వారు అభివర్ణించారు.

ఎమ్మెల్యే కావ్యను సత్కరించి ఆశీర్వదించిన మురళీమోహన్‌స్వామి

కావలి, జూన్ 10 ప్రభాతవార్త : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి)ని శ్రీశైవ క్షేత్రం శివశక్తి పీఠం ట్రస్ట్ పీఠాధిపతి మురళీమోహన్ స్వామిజీ సత్కరించి ఆశీర్వదించారు. సోమవారం కావలి ముసునూరులోని ఎమ్మెల్యే కావ్య నివాసానికి స్వామిజీ వెళ్లి ప్రత్యే కంగా ఆశీర్వదించారు. ఎమ్మెల్యేగా కావలి నియోజకవర్గ ప్రజల మన్నన లు పొందాలని, మంచిపేరు తెచ్చుకో వాలని స్వామిజీ కోరారు. రాజకీయా లలో మంచి భవిష్యత్ వుండాలని ఆయన దీవించారు.

సినీ నటుడు బాలకృష్ణ జన్మదిన వేడుకలు

వింజమూరు, జూన్10, ప్రభాత వార్త : వింజమూరు మండలం మాధవనగర్‌లో సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలను సోమవారం ఘనం గా నిర్వహించారు. మండల బా లకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు మం డాది మాల్యాద్రిరెడ్డి , ఎస్.కె. షరీఫ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్ య అతిథులుగా మండల టిడిపి నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, గొంగటి రఘునాథరెడ్డి,జూపల్లి రాజారావ్, వనిపెంట వెంకటనుబ్బారెడ్డి, కొండాపురం నాయకులు దామా మహేష్‌లు హాజరయ్యారు. భారీ కేక్‌ను కటిచేసి అభిమానులకు పంచిపెట్టారు. హిందూపురం నియోజకవర్గం నుండి మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ కొట్టిన బాలయ్యబాబు మరిన్ని కాలాల పాటు సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఉండాలని ఆకాంక్షించారు. తమిదపాడు, కాటేపల్లి, మాధవనగర్ బాలకృష్ణ ఫ్యాన్స్ నాయకులు పాల్గొన్నారు.

ఆవులను ఢీకొన్న ఆర్టీసి బస్సు

మర్రిపాడు, జూన్10, ప్రభాతవార్త : మండలంలోని రాజుపాళెం వద్ద నెల్లూరు : ముంబాయి జాతీయ రహదారి పై సోమవా రం ఆర్టీసి బస్సు గుంపుగా ఉన్న ఆవులను ఢీకొంది. ఈ ప్రమాదంలో 5 ఆవులు మృతి చెందాయి. జమ్మల మడుగు నుంచి వస్తున్న ఆర్టీసి బస్సు రోడ్డుపై గుంపులుగా ఉన్న ఆవులను ఢీకొట్టింది. దాంతో 5 ఆవులు మృతి చెందాయి. బస్సులోని ప్రయాణీకులు సురక్షితంగా ఉన్నారు.

16న నగరంలో జనసేన విజయోత్సవ ర్యాలీ

నెల్లూరు,జూన్10 ప్రభాతవార్తన-విద్య ఈనెల 16న నగరంలో తమ పార్టీ విజయోత్సవ ర్యాలీని భారీ స్థాయిలో నిర్వహించనున్నామని ఆ పార్టీ జిల్లా నాయకులు నూనెమల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక ఆమని గార్డెన్స్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ ఆదేశాల మేరకు నేడు జనసేన పార్టీ జిల్లా ముఖ్యనేతల సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ దేశంలోనే తొలిసారిగా పోటీ చేసిన 21 స్థానాల్లో అన్నింటిలో విజయం సాధించి నూరుశాతం ఫలితాలు సాధించి చరిత్ర సృష్టించిందన్నారు. రానున్న రోజుల్లో పార్టీలో ఇదే విజయాలను సాదించాలంటే పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయ్యాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని అందరూ నాయకులు కలసి పార్టీ బలోపేతానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈనెల 16న నిర్వహించ తలపెట్టిన విజయోత్స ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, అఖిలభారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, చిరంజీవి యువతరాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ నాయకులు గుడి హరిరెడ్డి,యువత నాయకులు గుర్రం కిషోర్‌బాబు,ప్రసాద్ యాదవ్, అన్నీ మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హలీమా సాదియాకు నగదు ప్రోత్సాహక బహుమతి

నెల్లూరు టౌన్, జూన్ 10, ప్రభాతవార్త : ఈ ఏడాది వెలువడిన పదో తరగతి ఫలి తాల్లో 586 అత్యధిక మార్కులు సాధించిన ఆత్మకూరు బీసీ బాలికల వసతి గృహం వి ద్యార్థినీ షేక్ హలీమా సాదియాకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వై.వెంకటయ్య నగదు ప్రోత్సాహక బహుమతిని అంద జేశారు. నెల్లూరు జిల్లాలోని ప్రభుత్వ బీసీ కళాశాల వసతి గృహ సంక్షేమాధికారులకు, ప్రీ మెట్రిక్ వసతి గృహ సంక్షేమాధికారులకు మరియు సహాయ బీసీ సంక్షేమాధికారులకు సోమవారం జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్టిఫికేట్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ, సాధికారిత అధికారి వై.వెంకటయ్య మాట్లాడుతూ ఈ ఏడాది జూన్1వ తేదీన కళాశాల వసతి గృహం ప్రారంభం అయ్యాయని, జూన్ 13వ తేదీన ప్రీ మెట్రిక్ వసతి గృహములు ప్రారంభించాలని, వసతి గృహ పరిసర ప్రాంతములు పరిశుభ్రంగా ఉంచాలని, వసతి గృహ సంక్షేమా ధికారులు, నాల్గో తరగతి సిబ్బంది పని చేసే గ్రామాలలోనే నివాసం ఉండాలని, ప్రభుత్వం జారి చేసిన చార్ట్ ప్రకారం విధులకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. రెన్యువల్ విద్యార్థులను జూన్30వ తేదీ లోపు చేర్చుకొని సంబంధిత సమాచారమును జిల్లా కార్యాలయానికి తెలియజేయాలని, నూతనంగా ప్రవేశం కొరకు వచ్చిన దరఖాస్తులను హాస్టల్ అడ్వైజరీ కమిటీ ఆమోదింపచేసుకొని, జూలై 31లోపు జిల్లా బీసీ సంక్షేమ కార్యాలయం నందు సమర్పించాలని ఆదేశించారు. వసతి గృహం ప్రారంభం నుంచే వసతి గృహంలో స్టడీ అవర్స్ నిర్వహించాలని, మెరుగైన ఫలితాలు సాధించుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వసతి గృహ సంక్షేమాధికారులను ఆదేశించారు. 2023-24వ విద్యా సంవత్సరంలో ఆత్మకూరులోని ప్రభుత్వ బీసీ వసతి గృహంలో 10వ తరగతి చదివిన విద్యార్థిని 586 సాధించిన షేక్ హలీమా సాదియాకు జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి వారి కార్యాలయంలో పర్యవేక్షకులుగా పనిచేస్తున్న మంద సాంసన్ రూ.5000లు డేటా ఎంట్రీ ఆపరేటర్ సృజన రూ.500, జిల్లా బీసీ సంక్షేమం మరియు సాధికారిత అధికారి అయిన వై.వెంకటయ్య, సిబ్బంది ఆధ్వర్యంలో నగదు బహుమతి అందజేస్తారు. 2024-25 విద్యా సంవత్స ఊరంలో కూడా 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి.శ్రీహి, సహాయ బీసీ సంక్షేమాధికారులు కే.ప్రసూనా,శ్రీదేవి,తేజోవతి, సుధాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణపట్నంలో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ముత్తుకూరు,జూన్10,ప్రభాతవార్త : సినీనటుడు,హిందూపురం ఎమ్మెల్యేగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించిన నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు మండలంలోని కర్నాలవీధి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యేకోల్లు కోదండరామయ్య,రాగాల శివకృష్ణ,శ్రీధర్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా వాసు,కర్నం ఏడు కొండలు మాట్లాడుతూ ఇటు సినీ రంగంలోనూ మంచి గుర్తింపు పొందిన హీరోగా నందమూరి బాలకృష్ణ మంచిపేరు తెచ్చుకున్నారని,అలాగే రాజకీయంగా కూడా మంచిపేరు తెచ్చుకున్నారన్నారు.వారి జన్మదిన వేడు కలు జరపుకోవడం సంతోషంగా ఉందన్నారు.కూటమి పాలనలో ప్రజలంతా సురక్షితంగా ఉంటా రని,సోమిరెడ్డిని సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.మధుసూధ న్‌రావు,కర్నం రాజా,పెద్దపాలెం హరిప్రసాద్, సుబ్రహ్మణ్యం, ఇంజేపల్లి ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

అనుమసముద్రంపేట,జూన్10,ప్రభాతవార్త : రాబోయే విద్యాసంవత్సరంలో బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఏఎస్‌పేట మండల ఎంపిపి బోయిళ్ళ పద్మజారెడ్డి , జడ్పీటిసి సభ్యురాలు పండిళ్ళపల్లి రాజేశ్వరమ్మలు పేర్కొన్నారు. సోమవారం ఏఎస్‌పేట ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పద్మజారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఇఒ జ్యోతి మాట్లాడుతూ 10వ తరగతి పరిక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణతను సాధించారన్నారు. 70మంది విద్యార్థులకు పైగా 500 మార్కులకుపైగా సాధించారన్నారు. ఈ ఏడాదికి సంబంధించి విద్యార్థులకు విద్యాకానుక పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్ అన్ని వచ్చి ఉన్నాయని, త్వరలో అన్ని పాఠశాలలకు అందజేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించే విధంగా ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. పిఆర్ ఎఇ ఖాదర్‌మస్తాన్ మాట్లాడుతూ మండలంలో సచివాలయాలు, ఆర్‌బికె విలేజ్‌క్లినిక్ భవనాలు కొన్ని పూర్తిచేశారని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అంగన్‌వడీ సెంటర్ల ద్వారా తల్లులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామన్నారు. ఉపాదిహామీ ఎపిఒ మాట్లాడుతూ ఉపాది హామీ పథకం ద్వారా మండలంలోని పలు పంచాయతీల్లో ఇప్పటికే పనులు ప్రారంభించామని మరికొన్ని పంచాయతీల్లో త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. సుమారు 45వేల పనిదినాలు కల్పించడం జరిగిందన్నారు. ట్రాన్స్‌కో ఎఇ నిరంజన్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో వైర్లు కిందకి వేలాడుతున్నాయని గ్రామస్తులు తెలపడంతో అందుకు సంబంధించిన నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేశామన్నారు. త్వరలో మంజూరైన వెంటనే వాటిపనులు చేపడతామన్నారు. జలవనరుల శాఖ ఎఇ లు పెంచలయ్య, పుల్లయ్యలు మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను తెలిపారు. పెద్దబ్బీపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని తూములకు చెక్కలు ఏర్పాటు చేయాలని కోరారు. చిరమన, ఏఎస్‌పేట పిహెచ్‌సి వైద్యాధికారులు జ్యోతిరాణి, మంజులమ్మలు మాట్లాడుతూ ఇమ్యునైజేషన్ ఆరోగ్యపరంగా ప్రభుత్వం అందజేస్తున్న సేవల గురించి తెలిపారు. ఈసమావేశానికి ఆర్‌డబ్ల్యుఎస్, ఆర్టీసి , ఆర్‌అండ్‌బి, వ్యవసాయ శాఖ అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడిఒ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ఏఎస్‌పేటలోని హిందూ స్మశానానికి బోరు ఏర్పాటుకు సభ్యులు ఆమోదించారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర చేనేత జౌళి శాఖ డైరెక్టర్ ఆదిలక్ష్మి, హౌసింగ్ ఎఇ వినోద్, ఎఇ శ్రీనివాసులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్